ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 23.11.2024 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు , పనితీరు, పరివర్తన అనే మంత్రం వల్ల భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను సంతరించుకుందని, దీనిని ఇప్పుడు ప్రపంచం గుర్తిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ఒడిశా చరిత్రలో కళింగ యుద్ధ అధ్యాయం ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపగలదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు.

3. మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసన సభ ఎన్నికలు, 15 రాష్ట్రాల్లో శాసన సభ లోక్ సభ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు జరుగుతుంది.

4. ఆస్ట్రేలియా లోని పెర్త్‌లో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 67 పరుగులతో ఈ ఉదయం ఆటను తిరిగి ప్రారంభిస్తుంది.

**MORN .PM- MEDIA SUMMIT**

గత 10 సంవత్సరాలుగా తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు , పనితీరు, పరివర్తన అనే మంత్రం వల్ల భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను సంతరించుకుందని, దీనిని ఇప్పుడు ప్రపంచం అంతా గుర్తిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. దృశ్య మాధ్యమం ద్వారా జర్మనీలోని స్టుట్‌గార్ట్ లో మీడియా హౌస్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేంద్రమోదీ ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు. ఈ కార్యక్రమానికి ఇండియా-జర్మనీ: సుస్థిరత వృద్ధి కోసం

ఒక కార్యాచరణ అనే ఇతివృత్తం పెట్టారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా భారత్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నదని, ప్రతి దేశం అభివృద్ధి కోసం భారత్‌తో సహకరించాలని నరేంద్రమోదీ అన్నారు. జర్మనీ రూపొందించిన 'ఫోకస్ ఆన్ ఇండియా' పత్రం దానికి ఉదాహరణగా ఉందని, భారతదేశం వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రపంచం ఎలా గుర్తిస్తోందో ఈ పత్రం ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. గత కొన్నేళ్లుగా భారత్-జర్మనీల మధ్య పరస్పర భాగస్వామ్యం నిరంతరం బలపడిందని అన్నారు. భారత్‌లో 1800కు పైగా జర్మన్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గత మూడు, నాలుగేళ్లలో ఈ కంపెనీలు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 34 బిలియన్ డాలర్లకు చేరుకుందని, రానున్న సంవత్సరాల్లో ఈ వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని నరేంద్రమోదీ అన్నారు. ఏ దేశమైనా వేగంగా అభివృద్ధి చెందాలంటే భౌతిక, సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచడం చాలా ముఖ్యమని నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. దేశంలో ఈ మూడు రంగాల్లో మౌలిక వసతుల కల్పన పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. భారత్‌లో తమ పెట్టుబడులను పెంచాలని జర్మనీ కంపెనీలను కూడా ఆయన ఆహ్వానించారు.

NSD

## PREZ ODISHA PARBA

ఒడిశా చరిత్రలో కళింగ యుద్ధ అధ్యాయం ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపగలదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలోని జెఎల్ఎన్ స్టేడియంలో మూడు రోజుల ఒడిశా పర్బ కార్యక్రమాన్ని ప్రారంభించి రాష్ట్రపతి మాట్లాడుతూ... కళింగ యుద్ధం 'చండశోక'ను 'ధర్మశోకం'గా మార్చిందని అన్నారు. ఈ యుద్ధం ప్రగతి సాధనకు శాంతి ముఖ్యమని ప్రజలకు బోధిస్తుంద ని అన్నారు . ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలు ఈనాడు ఘర్షణలను ఎదుర్కొంటున్నాయని రాష్ట్రపతి అంటూ, ఒడిశా సంస్కృతిలో సహనం , గుణం అత్యంత ముఖ్యమైన అంశంగా ఉందని అన్నారు. ఒడిశా కళలు, సాహిత్యం, నృత్యం, సంగీతం,

వంటకాల గొప్ప వారసత్వా న్ని ప్రజలకు తెలియజేయడంలో ఒడిశా పర్వా కార్యక్రమం ముఖ్యమైన పాత్ర పోషించిందని రాష్ట్రపతి అన్నా రు.

NSD

## COUNTING BY POLLS:

మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసన సభ ఎన్నికలు, 15 రాష్ట్రాల్లో శాసన సభ లోక్ సభ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు జరుగుతుంది. మహారాష్ట్రలోని 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగగా, ఝార్ఖండ్లో 81 స్థానాలకు రెండు విడతలుగా 13, 20 తేదీల్లో పోలింగ్ జరిగింది . ఈ రాష్ట్రాలతో పాటు 15 రాష్ట్రాల్లో ఉన్న 48 శాసనసభ నియోజకవర్గాలు , రెండు పార్లమెంటరీ స్థానాలకు కూడా జరిగిన ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ను ఈరోజు చేపడతా రు. కేరళలోని వాయనాడు పార్లమెంటరీ స్థానానికి, మహారాష్ట్రలో నాందేడ్ పార్లమెంటరీ స్థానానికి కూడా ఉప ఎన్నికలు నిర్వహించారు. ఉత్తరప్రదేశ్లో తొమ్మిది శాసనసభ స్థానాలు , రాజస్థాన్లో 7, పశ్చిమ బెంగాల్లో ఆరు, అస్సాంలో ఐదు, బీహార్, పంజాబ్ రాష్ట్రాల్లో చెరో 4, కర్ణాటకలో మూడు, కేరళ, మధ్యప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో రెండు చొప్పు, ఛత్తీస్గఢ్, గుజరాత్, ఉత్తరాఖండ్, రాష్ట్రాల్లో ఒక్కొక్క స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి.

NSD

## ARMY CHIEF-NEPAL VISIT

భారత సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది నిన్న నేపాల్ ప్రధానమంత్రి కె. పి. శర్మ ఓలీ, నేపాల్ రక్షణ మంత్రి మన్బీర్ రాయ్లతో సమావేశం జరిపారు. భారతదేశం, నేపాల్ మధ్య ప్రత్యేకమైన, సన్నిహిత ద్వైపాక్షిక రక్షణ సహకారానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. జనరల్ ద్వివేది ఐదు రోజుల నేపాల్ పర్యటనలో ఉన్నారు. నేపాల్, భారతదేశం మధ్య సైనిక సిబ్బంది ప్రధానాధికారులకు పరస్పర గౌరవ జనరల్ బిరుదు ప్రదానం కొనసాగింపుపై ప్రధానమంత్రి ఓలీ సంతోషం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని

మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు . ఈ సందర్భంగా భారత ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ... ద్వైపాక్షిక సంబంధాల విస్తరణకు తన వంతు కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ముఖ్య సలహాదారు బిష్ణు రిమా ; నేపాల్‌లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ; విదేశాంగ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ , తదితరులు కూడా సమావేశానికి హాజరయ్యారు. అంతకుముందు గురువారం , దేశాధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ భారత ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేదికి నేపాలీ ఆర్మీ గౌరవ జనరల్ బిరుదును ప్రదానం చేశారు.

NSD

**NATO UKRAINE MEET**

ఇటీవల హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణితో రష్యా తమ సెంట్రల్ సిటీపై దాడి చేసిన దరిమిలా ఉక్రెయిన్, NATO మంగళవారం బ్రస్సెల్స్ లో అత్యవసర చర్చలు జర పనున్నాయి. ఉక్రెయిన్ అభ్యర్థన మేరకు రాయబారుల స్థాయిలో ఈ సమావేశం జరుగుతుంది. గురువారం డ్నిప్రో నగరంలోని సైనిక కేంద్రంపై రష్యా దాడి కారణంగా ఉక్రెయిన్ భద్రతను కట్టుదిట్టం చేయడంతో పార్లమెంట్ సమావేశాన్ని రద్దు చేశారు. ఇలా ఉండగా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక టెలివిజన్ ప్రసంగం చేస్తూ... ఉక్రెయిన్ అమెరికా, బ్రిటన్ దీర్ఘశ్రేణి క్షిపణులతో తమ దేశంపై దాడి చేసినందుకు ప్రతీకారంగా తాము కూడా దీర్ఘ శ్రేణి క్షిపణులతో చేశామని చెప్పారు. రష్యా ప్రయోగించిన దీర్ఘశ్రేణి క్షిపణిని ఉక్రెయిన్ నిరోధించలేకపోయింది.

NSD

**IFFI**:

గోవాలో జరుగుతున్న 55వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం లో నిన్న రెండవ రోజు 70 చిత్రాలకు పైగా ప్రదర్శిం చారు. ఈ చిత్రోత్సవంలో వివిధ భాషలు దేశాలకు సంబంధించిన ఈ చిత్రాలను ప్రదర్శించారు. ఫిలిం బజార్ అనే వేదిక పైన నిర్మాణంలో ఉండే ఫిలిం ప్రాజెక్టులు , స్వతంత్ర, ప్రాంతీయ , సమాంతర సినిమాను ప్రోత్సహించడం , భౌగోళిక డిస్ట్రిబ్యూటర్లు , సేల్స్

ఏజెంట్లు, ఆర్థిక సంస్థలు , దర్శకులకు, మధ్య సమన్వయం కల్పించడం మొదలైన మొదలైన అంశాలపై చర్చిం చారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమలో కొత్త సంబంధాలు ఏర్పరచుకునేందుకు ఈ వేదిక అవకాశాలు కల్పిస్తోందని, అంతర్జాతీయ చలనచిత్ర ప్రముఖులు తెలియజేశారు. నిన్న సాయంత్రం జరిగి న అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో గోవా ఎంటర్టైన్మెంట్ సొసైటీ కార్యాలయం నుంచి కళా అకాడమీ వరకు ఊరేగింపు జరి గింది. ఈ సందర్భంగా పెరేడ్ మార్గంలో ఆకాశ దీపోత్సవాన్ని కూడా నిర్వహించారు . ఈ పోటీలో పాల్గొనే వారికి నగదు బహుమానాలు ఇస్తారు.

NSD

## PM - MANN KI BAAT:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ , విదేశాల ప్రజలతో తన ఆలోచనలను పంచుకు నే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఆకాశవాణిలో ప్రసారం కానుంది . ప్రతి నెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో ఇది 116వ ఎపిసోడ్ . ఈ కార్యక్రమం ఆకాశవాణి , దూరదర్శన్ , AIR న్యూస్ వెబ్‌సైట్, Newsonair మొబైల్ యాప్ తదితర మొత్తం నెట్‌వర్క్ లో ప్రసారం అవుతుంది. ప్రధానమంత్రి మన్ కీ బాత్ హిందీ భాషలో ప్రసారమైన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

### IND VS AUS

క్రికెట్‌లో, పెర్త్‌లో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓవర్‌నైట్ స్కోరు ఏడు వికెట్ల నష్టానికి 67 పరుగులతో ఈ ఉదయం ఆటను తిరిగి ప్రారంభిస్తుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ ఉదయం 7:50 గంటలకు ప్రారంభం కానుంది . భారత జట్టులో జస్ప్రీత్ బుమ్రా నాలుగు వికెట్లు పడగొట్టారు.

NSD

## UN – LEBANON:

లెబనాన్ లో సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాల్సిందిగా హెచ్చరికలు , విమాన దాడుల కారణంగా ఎనిమిది లక్షల 80 వేల మందికి పైగా ప్రజలు తమ ఇ ళ్లు విడిచి పారిపోవాల్సి వచ్చిందని యునైటెడ్ నేషన్స్ వెల్లడించింది. లేబర్ నాన్ లో ఇప్పటికీ కొనసాగుతున్న యుద్ధం వల్ల వారికి ఆహార భద్రత లోపం ఏర్పడుతోందని యునైటెడ్ నేషన్స్ మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయం వెల్లడించింది . 8,80,000 మంది దేశంలో నిర్వాసితులయ్యారని వారిలో 20 వేల మందికి పైగా వలస కార్మికులు ఉన్నారని అంతర్జాతీయ వలస సంస్థ తెలియజేసింది. ఐదు లక్షల మందికి పైగా ప్రజలు లెబనాన్ విడిచి సిరియాకి పారిపోయారని , వారిలో సగం మంది పిల్లలేనని కూడా యునైటెడ్ నేషన్స్ శరణార్థుల సంస్థ తెలియజేస్తుంది.

NSD

**GHOSH:: ANJALI MP-I 23.11.2024**

**MORN .PM- MEDIA SUMMIT**

Prime Minister Narendra Modi has said that the world is now acknowledging India’s strategic importance due to the mantra of reform, perform and transform being implemented by his government over the last 10 years. Prime Minister said this while addressing an event through video conferencing which was organised by a media House in Germany's Stuttgart. The theme of the event was India-Germany: A Roadmap for Sustainable Growth. Mr Modi said that India is the fastest growing economy in the world and every country wants to collaborate with India for development. Mr Modi added that ’Focus on India' document of Germany is an example of it and this document reflects that how the world is acknowledging India's strategic importance. Prime Minister said that India has introduced new policies for every sector and prepared itself to achieve a rapid growth in 21st century. Mr Modi said that his government has brought to an end the red tapism to promote ease of doing business. He said, India has strengthened the banking system in the country to make available affordable capital for development. The Prime Minister highlighted that a strong foundation has been laid on which the grand edifice of Viksit Bharat will be built. He added that Germany will be a dependable partner of India in its development journey. Mr Modi said that over the past few years, the mutual partnership between India and Germany has continuously strengthened. He mentioned that more than 1800 German companies are operating in India and these companies have

invested 15 billion dollars in the last three to four years. Mr Modi said that the bilateral trade between the two countries has touched around 34 billion dollars and in the coming years this trade will grow further. Mentioning that manufacturing and engineering have played an important role in Germany's development journey, Mr Modi said that India is also moving towards becoming a huge manufacturing hub of the world. He mentioned that India provides Production Linked Incentive to the manufacturers associated with the Make in India. He said, today, India is one of the leading countries of the world in mobile and electronics manufacturing. Mr Modi also emphasised that for fast development of any country, it is important to increase investments in physical, social and digital infrastructure. He said, the work of infrastructure creation is going on at a fast pace on these three fronts in the country. He also invited the German companies to ramp up their investment in India. He also invited those to the country, which still does not have a base in India.

**<><> CB/ANAND/0401 HRS**

**GAURAV :: KAVITA EP-I 22.11.2024**

**PREZ ODISHA PARBA**

President Droupadi Murmu has said that the Kalinga war chapter of Odisha’s history can show the path of peace to the world. Inaugurating the three-day Odisha Parba programme at JLN Stadium in New Delhi this evening, the President said the Kalinga War turned 'Chandashoka' into 'Dharmashoka'. President Murmu said this war teaches people that peace is important for progress. The President mentioned that some parts of the world are facing conflicts today. The President said that the most important aspect of Odisha's culture is tolerance. President Droupadi Murmu urged people to live with affection and harmony and work to the best of their ability for India and Odisha. The President said that Odisha Parba has played an important role in making people aware of the rich heritage of Odisha’s art, literature, dance, music, and cuisine.

**<>ANUPAM MISHRA/2035 HRS**

**PKG::ANJALI MP-I 23.11.2024**

**MAHARASHTRA - COUNTING OF VOTES**

The election machinery of Maharashtra is fully geared up and prepared for the counting of votes today for the legislative assembly elections. Polling

for the 288-member Maharashtra Legislative Assembly took place on 20th November. The counting for the lone by-election in the Nanded Lok Sabha constituency is also scheduled for today. The counting of votes will commence at 8:00 AM at all designated centres. Postal ballots will be counted first, followed by votes cast on EVMs, which will begin at 8:30 AM. A total of 288 counting centres have been set up across the state for the assembly elections, with a separate centre established for the Nanded Lok Sabha constituency. Additionally, 288 observers have been deployed to oversee the assembly vote counting, while two observers will supervise the counting process for the Nanded Lok Sabha seat. Elaborate security arrangements have been put in place to ensure a smooth and orderly counting process. Central, state, and local security forces are stationed at the counting centres. All necessary measures have been taken as Maharashtra's election season nears its conclusion with the announcement of the results.

**><>ANKITA APTE/MUMBAI/MAIL/0541**

**S N DAS::KR NP-II 22.11.2024**

**ARMY CHIEF-NEPAL VISIT**

Indian Army Chief General Upendra Dwivedi today called on Prime Minister of Nepal K. P. Sharma Oli and Defence Minister of Nepal Manbir Rai and discussed various aspects of unique and close bilateral defence cooperation between India and Nepal. General Dwivedi is on a five-day visit to Nepal. PM Oli expressed happiness over the continuity of the exchange of conferring the title of honorary general to each other’s army chiefs between Nepal and India. He also underscored the need to further expand collaboration between the two countries. On the occasion, Indian Army Chief expressed his belief that he would play his part for the expansion of the bilateral relations. PM's chief advisor Bishnu Rima; Indian Ambassador to Nepal, Naveen Srivastava; Joint Secretary at Foreign Ministry, Bhrigu Dhungana; and major general of Nepali Army, Madhukar Karki also attended the meeting. Earlier on Thursday, President Ramchandra Paudel had conferred the insignia of honorary general of Nepali Army on the Indian Army Chief General Dwivedi. He visited Nepali Army Command and Staff College at Shivapuri and addressed the students and staff today.

**<><>SWETA SINGH/KATHMANDU/MAIL/0145 HRS**

PKG/ANJALI MPII 23/11/24

**NATO UKRAINE MEET**

NATO and Ukraine will hold emergency talks in Brussels on Tuesday after Russia attacked a central city with an experimental, hypersonic ballistic missile that escalated the nearly 33-month-old war..The meeting, requested by Kyiv, will take place at the ambassadorial level, the diplomatic sources specified.In the meantime Ukraine's parliament canceled a session as security was tightened following Thursday's Russian strike on a military facility in the city of Dnipro. Earlier In a stark warning to the West, President Vladimir Putin said in a nationally televised speech to his nation that the attack with the intermediate-range Oreshnik missile was retaliation for Kyiv's use of U.S. and British longer-range missiles capable of striking deeper into Russian territory. Ukraine's air defense system could not intercept the projectile which attacked at a speed of Mach10 or 3 kilometer per second.
NET /0509HRS

**MANN KI BAAT:** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani this Sunday. It will be the 116th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website, and Newsonair mobile app. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**GAURAV EP-II 22.11.2024**
**UN - LEBANON**

United Nations said that evacuation orders and air strikes forced more than 8 lakh 80 thousand people from their homes in Lebanon. The UN Office for the Coordination of Humanitarian Affairs, OCHA said, those remaining in Lebanon face deteriorating food security. The International Organisation for Migration reported that more than 8 lakh 80 thousand people were displaced within the country, including more than 20,000 migrants who have been forced to flee both their homes and workplaces. The UN Refugee Agency reported that more than 5 lakh people left Lebanon for Syria and that more than half of them were children.
<><><>**PARAS/IANS/1632 HRS**

**GAURAV :: KAVITA EP-I 22.11.2024**
**IFFI (FOR ESD BULLETIN)**

Today marks Day 2 of film screenings at the 55th International Film Festival of India (IFFI). Over 70 films, spanning various genres, languages, and countries of production are being screened today. Film Bazaar that focuses on facilitating film projects at various stages of production, promoting independent, regional, and art-house cinema, and connecting global distributors, sales agents, and funding agencies with filmmakers has been garnering a lot of attention and participation. While speaking to Akashvani, IFFI's special invitee George Tiller at Film Bazaar shared that his experience has been overwhelmingly positive as it has provided him with opportunities to build new connections. Film personalities from various segments are also present at the Film Bazaar. Speaking to Akashvani, film and OTT actress Rashmi Agdekar explained how a platform like the Film Bazaar helps her as an artist by providing opportunities to meet directors and producers. Apart from this, One of the most anticipated moments of the day is going to be the IFFI Parade, which is scheduled for the evening. The parade will start from the Entertainment Society of Goa office and culminate at Kala Academy. Adding a magical touch to the festivities, the Sky Lantern Competition will be held along the parade route. Participants will also have the chance to win cash prizes.

**<>DURGESH BHADAURIA/ GOA/MAIL/ 1626 HRS**

**GHOSH MP-II 23.11.2024**

**MORN CRICKET - IND VS AUS**

In Cricket, Australia will resume their first innings with overnight score of 67 for seven against India in the opening Test match of the Border-Gavaskar Trophy in Perth, this morning. The match is schedule to begin at 7:50 am IST. Jasprit Bumrah led India's fightback from the front with four wickets on Day 1. Earlier, India got off to a weak start and were bundled out for 150 runs in their first innings. Debutant Nitish Kumar Reddy was the highest scorer for the visitors with 41 runs off 59 balls. Josh Hazlewood was the leading wicket-taker for Australia with 4 wickets.

**MAYUR/NET/0539**